

అవిరెడ్డి నారాయణరావు

ప్రభాకరము ఆఫీసుకు వెళ్ళేసరికి ఉదయం పది గంటలైనది. ఇంకా తాసీల్దారుగాని, డిప్యూటీ తాసిల్దారుగానీ ఇంకా రాలేదు. ఆఫీసులో జన సంచారముకూడా ఎక్కువగా ఉన్నట్లు కనపడలేదు కాని. నిశ్శబ్దాన్ని భంగముచేస్తూ ప్రక్క గదిలో నించి టైపు చేస్తున్న చప్పుడు. స్పష్టముగా వినిపిస్తున్నది. ప్రభాకరము ఆ చప్పుడు అనుసరించి ప్రక్కగదిలోనికి నడిచాడు

ఒక ఇరువది సంవత్సరముల ప్రాయం గల అమ్మాయి, తనకీ ప్రపంచముతో సంబంధములేను అన్నట్లు, తలవంచుకొని, టైపు చేస్తుంది.

ఏమండి...? పిలిచాడు ప్రభాకరం.

ఏమి అన్నట్లుగా.. ఒక్కసారి ముఖముపైకెత్తి చూసింది.

ఆ చూపుకు ప్రభాకరము మనస్సులో కంగారు పడ్డాడు అయినా నిగ్రహించుకొని .. తాసిల్దారు గారు ఎన్ని గంటలకు వస్తారండీ ..?

ఇంకొక అర్ధగంటలో రావచ్చునని, చెప్పి తిరిగి తన పనిలో నిమగ్నమయింది రాధ.

రాధ ..ఆ ఆఫీసులో ఒక్కతే "లేడీ." చాలా సిన్సియర్‌గా పని చేస్తుంది. గత సంవత్సర కాలము నుండి పేరు సంపాదించుకుంది తన సుపీరియర్సు దగ్గర. అవివాహిత. చాలా స్ట్రిక్టుగా ఉంటుందని (క్యారెక్టరు విషయములో) ఆ వూరిలో ప్రతీతి చాలా చలాకీ అయిన పిల్ల.

ప్రభాకరము మొదటిసారిగా 'రాధ' చూసిన చూపులకు గాబరా పడ్డాడు. తరువాత కాస్త పొంగ పడ్డాడు కూడాను. మనసులోనే. ఏమైనా ముందు తను వచ్చిన పని నెరవేర్చుకోవాలని, ఆ రూము నుండి పైకివచ్చి, వరండాలో కూర్చున్నాడు. ఇంతలో తాసీల్దారుగారు డిప్యూటీ తాసిల్దారుగారు, మిగతా స్టాఫు. అంతావచ్చి ఎవరి పనులలో వారు నిమగ్నులయ్యారు.

ప్రభాకరము. మొదటిసారిగా తన డ్యూటీలో జాయిను అయినాడు. అతను ఇంతకు ముందు. ఎక్కడా పని చేయలేదు మెట్రిక్యులేషను ప్యాసయ్యి ఆంధ్రా పబ్లిక్ సర్వీసు కమిషను ప్యాసయినాడు ఇతని సీటు. రాధఉన్న సీటుకు ఎదురుగానే, అనుకోకుండా సంభవించిన ఈ ఛాన్సుకు, మనస్సులో దేముణ్ని ప్రార్థించుకున్నాడు.

పని చాలా క్రొత్త కావటముచేత, మిగతా గుమస్తాలలా వ్రాయలేకపోతున్నాడు. కాని ఏవో కొద్దిపాటి కాగితాలు నింపుతున్నాడు. తన పనిలో బాహ్య ప్రపంచాన్నే మర్చిపోయాడు.

"క్రొత్త మోజు' అలాగే ఉంటుందిరా అన్నాడొక మహానీయుడు మరియొక మహానీయునితో. అస్పష్టముగా వినిపించిన మాటలకు ముఖము పైకెత్తి ప్రక్కకు చూశాడు. అప్పుడే వెళ్ళిపోతున్నారు, తన ప్రక్క సీట్లలో కూర్చున్న. సాటి గుమస్తాలు. ఎదురుగానున్న 'రాధ', వైపుకు మరలించాడు తన దృష్టిని ప్రభాకరము ఇంకా రాధ టైపు చేస్తూంది ఇంతలో గోడ గడియారం ఆరు గంటలు కొట్టింది. ఇక నీ పని ఈ పూటకు సరి పెట్టు అన్నట్లుగా. అయినా మరి రెండు కాగితాలు నింపి పోవాలనిపించింది.

"ఏమండీ, చాలా టయిము అయినది. ఇంటికి రారా...?" అన్న రాధ మాటలు వినగానే, దృష్టిని తన పనినుంచి బాహ్య ప్రపంచానికి మరలించాడు ఎదురుగా రాధ నిలబడి ఉంది. తనుగురించి వెయిట్ చేస్తుంది "అలాగేనండి" అంటూ తన సీటునుంచి పైకిలేచాడు ప్రభాకరము రాధను అనుసరించాడు

ఎక్కడకు వెళ్ళాలి? తనకు రూమంటూ ఇంకా ఏమీలేదు. అలా హోటలుకు వెళ్ళి భోజనము చేసి, ఆ రాత్రికి ఆఫీసులోనే పడుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఇద్దరూ మౌనముగా అలానడుస్తూ రోడ్డు ఎక్కారు.

ఏమండీ ఈ ఊరిలో మీరెలిటివ్సు ఎవరైనా ఉన్నారా...?" అంటూ అడిగింది రాధ.

నాకు తెలిసినంత వరకూ ఎవరూలేరు సమాధానము చెప్పాడు ప్రభాకరము.

అయితే ఈ రాత్రికి. నా రూముకు రండి. విశ్రాంతి తీసుకుందురుగాని.

అబ్బే అక్కర్లేదండి హోటలులో భోజనముచేసి తిరిగి. ఆఫీసుకు వెళ్ళి ఈ రాత్రికి అక్కడే నిద్ర పోతాను.

అమ్మ బాబోయ్...! మన ఆఫీసులోనా. వద్దండి. నా మాట వినండి అదంతా దయ్యాల వాతావరణము చూశారా మన ఆఫీసుకు దగ్గరలోనే గుడిచేతి ప్రక్కగా, శ్మశానము మరో ప్రక్క చాలా భయంకరమైన పెద్ద పెద్ద మఱ్ఱిచెట్లు మీకా వాతావరణములో నిద్ర పట్టదు అయినా... చూడండి. మీకు మా రూములో ఈ రాత్రికి నిద్ర పోవుటకు ఎటువంటి అభ్యంతరము లేదు ప్లీజ్... మీరు కాదనక, నాతో రండి, మనకు భోజనము కూడా రూములోనే...

రాధ మాటలు వింటున్న ప్రభాకరం... ఆలోచనలకు అంతు చిక్కడములేదు తన మెదడులో వేయి గుర్రాలు ఒక్కసారిగా పరుగెత్తుచున్నట్లుగా ఉంది. ఏమిటీ "రాధ" మాటల ధోరణి...? ఇంతకు ముందు రాధను ప్రభాకరముగాని, ప్రభాకరాన్ని రాధగాని చూచి ఉండలేదు. ఒకే ఆఫీసులో పనిచేసే మాత్రము.. ఒకే ఒక రోజులో ఇంత చనువు ఎలా వచ్చింది...? ఒంటరిగా ఉంటున్న ఆడది, ఒక అపరిచితుణ్ని తన రూముకు ఆహ్వానించడమేమిటి? అందులోనూ రాత్రి పూట...!! ఏమిటి ఈ విపరీతము...? ఇలా అనేక విధాలుగా ఆలోచిస్తూనే రాధ వెనుక అప్రయత్నముగా అనుసరించాడు ప్రభాకరము.

ఇదేనండి నా రూము...అన్నరాధ మాటలువిని ఊహాలోకంనించి తేరుకొన్నాడు ప్రభాకరము. అలా కూర్చోండి అంటూ చైర్ ఆఫరు చేసింది రాధ. మంత్రముగ్ధునిలా కూర్చున్నాడు. ఇప్పుడే వస్తానని లోపలకు వెళ్ళిన రాధ రెప్పపాటులో ప్రత్యక్షమయ్యింది. రెండు స్వీటుప్లేట్లతో. ఒకటి ప్రభాకరంకు ఆఫర్ చేసింది. అబ్బే ఇప్పుడేమి వద్దండి అన్నాడు.

ఊ... ఊఁ... మీరు తీసుకొనకపోతే నామీద ఒట్టే... అంటూ దగ్గరగా వచ్చింది... అబ్బే ఇప్పుడు ఆకలిగా లేదండి...

సరే పోనీలెండి... ఈ ఒక్కటే తినండి. అని రాధ తనచేతితో ఒక 'లడ్డు'తీసి ప్రభాకరము నోటిలో పెట్టింది. ప్రభాకరము ఇక కాదనలేక పుచ్చుకున్నాడు. అప్పుడు రాధయొక్క మృదువైన హస్తము, ప్రభాకరము బుగ్గకు తగిలింది, ఆ స్పర్శకు ప్రభాకరము చెప్పలేని వింత... వింత అనుభూతులనుఊహించుకున్నాడు. కానిరాధయొక్క ఈ వింతప్రవర్తన ప్రభాకరమునకు ఏమిఅంతుచిక్కడములేదు అలా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

తన ఆలోచనను భగ్నముచేస్తూ...'ఏమిటండీ! అలా దీర్ఘముగా ఆలోచిస్తున్నారు...!' అందిరాధ.

'ఏమిలేదు...' ముక్తసరిగా సమాధానము ఇచ్చాడు.

"సరేలెండి, బాత్‌రూముకువెళ్ళి స్నానము చేసి రండి. భోజనానికి టయిముఅయినది."

ప్రభాకరము స్నానము. ముగించి వచ్చేలోపున, భోజనము వడ్డించింది రాధ. "ఇలారండి. వడ్డించాను, భోజనముచేసి విశ్రాంతి తీసుకోండురుగాని" అన్నదిరాధ. రాధ మాటలు ప్రభాకరమునకు శాసనములవలె అనిపించాయి. మారుమాట్లాడక, భోజనమునకు ఉపక్రమించాడు.

ప్రభాకరము, హాలులో వెల్లకిలాపడుకొని. తిరుగుచున్న ఫేనువైపు చూస్తూ ఆలోచిస్తున్నాడు. ఏమిటీ అనుబంధము...? ఎక్కడటి ఆత్మీయత...?

కనీసము ఏడాదో తెలియని క్రొత్తవ్యక్తిపై ఎందుకీ ఆప్యాయత...??? ఎంత ఆలోచించినా, ఈ ప్రశ్నలకు సమాధానము దొరకలేదు. అలా ఆలోచిస్తూనే నిద్రపోయాడు.

రాధ కూడా మరొకమంచముపైన దుము వాల్చింది. ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టడము లేదు. గతాన్ని ఆలోచిస్తూంది తన వారన్న వాళ్ళు ఉండికూడా వాళ్ళను దూరము చేసింది సంఘము తనకబంధ హస్తాలతో. తన తల్లి వివాహము మరియొక, కులమువానితో చేసుకుంది. అదేకారణముగా సంఘము వెలివేసింది. సంఘ భీరువైన తన తండ్రి, తన కన్నకూతురునే శాశ్వతముగా దూరము చేసుకున్నాడు. ఆ నాటి నుంచి, ఈ నాటివరకూ అంటే సుమారు ఇరువది సంవత్సరాలుగా అమ్మ. తాతయ్య ఇంటికి వెళ్ళలేదు. కాని అమ్మనాకు ఎన్నోపర్యాయములు ఎన్నోవిధాలుగా... తాతయ్యగారి గురించి చెప్పుతుండేది. అక్కడ ప్రభాకరము మామయ్య ఉన్నాడని ఎంతో అందముగా ఉంటాడని,ఎన్నెన్నో చెప్పుతున్నది. అప్పుడు నాకు నిజముగా అక్కడకు వెళ్ళాలని ఉండేది. కాని తన కన్నకూతురునే దూరముచేసుకున్న తాతయ్య నన్ను ఆదరిస్తాడనే నమ్మకమేమిటి...? తన తల్లికి స్థానములేని చోటుకు తాను ఎందుకు వెళ్ళాలి...?

ఇంతలో దిగ్గున లేచి. మొన్నతాతయ్య దగ్గర నుండి వచ్చిన కవరుతీసి మరల చదవ నారంభించింది:

చి॥ రాధకు.

మీ తాతయ్య ఆశీర్వదించి వ్రాయునది. తాతయ్య అంటే ఎవరా...? అని ఆలోచిస్తున్నావు కదూ...? అవునమ్మా అలా ఆలోచించడములో. ఏ తప్పులేదు. నా మనుమరాలిగా నిన్ను ఎత్తుకొని, ముద్దు పెట్టుకొనే యోగ్యత నాకా నాడుకలగలేదు తల్లీ...! కనీసము ఇప్పుడైనా నిన్ను చూసి ఆశీర్వదించే భాగ్యము నాకా 'విధి' కలిగించలేదు నేను చాలా పిరికి వాణ్ని. ఈ సంఘానికి భయపడి పోయాను. ఈ సంఘాన్ని ఎదిరించే ధైర్యము నాకీనాటికి లేదు. సంఘానికి భయపడి. కులాంతర వివాహము చేసుకొన్న నా కన్నకూతురిని దూరము చేసుకొన్నాను. బాంధవ్యాన్ని త్రుంచుకున్నాను. కాని మమకారాన్ని చంపుకోలేకుండా ఉన్నాను. ఏం...చేయను తల్లీ...ఈ లోకులు కాకులు లాంటివాళ్ళు. అనేక విధాలుగా నా మనస్సును పాడుచేసారు, దానికి తోడుగా "విధి" కూడా వాళ్ళను బలపరచింది.

కాని నా మనస్తత్వమును గ్రహించిన,నా గారాలకూతురు. ఇక నన్ను చిత్రహింస చేయదలచక ఇక నా ముఖమైనా చూడలేదు. కాని ఎప్పటికప్పుడు తన యోగక్షేమాలు, ఉత్తరాలు ద్వారా తెలుపుతూనే ఉన్నది. నీవు పుట్టావని, పెద్దదానవయ్యావని, బాగుగా చదువుచున్నావనీ, ఎన్నో ఉత్తరాలు కూడా వచ్చాయి. నీకు ఉద్యోగము వచ్చిందని కూడా, నీ అడ్రసుతో ఉత్తరము వ్రాసింది. కాని నేను నీకింతవరకూ ఉత్తరము వ్రాయలేదు. దానికి కారణము ఇంతగాథను నీకు వ్యక్తపరచి, నీ మనస్సుకు బాధకలిగించలేక. కాని ఇప్పుడు వ్రాయక తప్పలేదు. ఈ సుదీర్ఘమైన జాబువలన. "విధి" అనుకూలిస్తే రెండు దశాబ్దాల క్రిందట విడిపోయిన మన బాంధవ్యము తిరిగి ఏకమవుతుంది,

మీ మామయ్య ప్రభాకరము గురించి ఇంతకు ముందే మీ అమ్మ చెప్పిఉంటుంది. వాడు ఇపుడు దైవకృప వలన, నీవు పనిచేస్తున్న ఆఫీసులోనే గుమస్తాగా రాబోతున్నాడు. ఆర్డర్సు నిన్ననే వచ్చాయి మంచిది చూసుకొని మూడు. నాలుగు రోజులలో వస్తాడు.చూడుతల్లీ అతని యోగక్షేమాలు నీవే చూసుకోవాలి, ఈ ఉత్తరము ఏ పరిస్థితులలోనూ, అతనికి చూపించవద్దు. నేనింతవరకూ వాడికి, ఈగాథ తెలియనీయలేదు. కనీసముతనకు ఒక అక్క ఉన్నట్లుకూడా తెలియనీయలేదు. దానికి కారణము...ఇంత విషాద గాథను వాడికి తెలిపితే వాడు ఎలా మారతాడోనని నా భయము. అయినా యువక రక్తముకదా...? ఉద్రేకాలు ఎలా ఉంటాయో చెప్పలేము,

అమ్మా...నేనునీనుండి ఒక్కటి ఆశిస్తున్నాను. నేను నా గారాల కూతురుకు చేసిన అన్యాయమునకు ఎంతగానో కుమిలిపోతున్నాను. కాని సంఘాన్ని ఎదిరించలేను. నేను చేసిన అన్యాయం రూపుమాయాలంటే ఒక్కటే మార్గము అది నీలోనే ఉంది, అదీ...వ్రాయడానికి సాహసించలేకపోతున్నాను. కాని వ్రాయక తప్పదు. నీవూ, ప్రభాకరము ఒక ఇంటి వాళ్ళుగా అవ్వాలి అదే నా కోరిక. నా కోరికను మన్నిస్తావని ఆశిస్తున్నాను. చూడు తల్లీ నీవు అతి తెలివిగా వ్యవహరించి, మీ మామయ్యను నీవానిగా చేసుకో. విధి తప్పక మీకు అనుకూలిస్తుంది. ఇదే నేను నిన్ను చివరిసారిగా అర్థించేది.

ఇట్లు
నీ తాతయ్య
వి. రంగనాథం

ఒక్కసారి నిట్టూర్చి, ఆ ఉత్తరాన్ని టేబులు పైన పెట్టి నిద్రపోయింది రాధ, ఉదయము లేచే సరికి ఎనిమిది గంటలైంది. అప్పుడే ప్రభాకరము స్నానము చేసి వస్తున్నాడు.

మంచముపైనించి లేస్తూనే-"అప్పుడే స్నానము అయిపోయిందేమిటి? మామయ్యా" అంది అప్రయత్నంగా. కాని అప్రయత్నంగా 'మామయ్యా' అన్న మాటకు రాధ కాస్త తత్తరపడింది. ముఖములో చెప్పలేని మార్పు కలిగింది.

"ఏం? రాధా అలా గాబరాపడుతున్నావు...? రహస్యము బయటపడిపోయిందనేగా...?"

"టేబులుమీద నున్న, నాన్నగారు వ్రాసిన లెటరు ఇందాకనే చదివాను. పరిస్థితి అంతా అర్థమయినది. సంఘాన్ని ఎదురించలేని నాన్నగారు ఈ రూపములోనైనా తన పాపకృత్యానికి పరిహారము కోరుకున్నందుకు నే నెంతగానో గర్విస్తున్నాను. చూడు రాధా...నీవు అన్యథా భావించకు. నేనేమి సంఘ భీరువుని కాదు. సంఘాన్ని ఎదిరించే శక్తి భగవంతుడు నాకు ప్రసాదించాడు. పద రాధా ...

# సత్యమే జయం

[21 వ పేజీ తరువాయి]

తెలిసిపోయింది. రాజు ఏమేమి వస్తువులు పోయాయో చూచి రమ్మని మంత్రిని పంపాడు. మంత్రి తూర్పు గదిలోకి వెళ్లి పెట్టె తెరచి. అందులో ఒక రత్నాన్ని చూసాడు. అతను ధన వ్యామోహంచే, ఆ రత్నాన్ని తీసుకొని దాచుకొన్నాడు. ఏమీ ఎరగనట్లుగా రాజు దగ్గరకి వచ్చి "రాజా! అక్కడ ఉన్న పెట్టెలో రత్నాలు లేవు. మూడు రత్నాలను దొంగ అపహరించాడు." అని చెప్పాడు.

రాజు అసలు దొంగను పిలిపించాడు. "ఓయీ! నువ్వు నిన్నటి రోజు రాజభవనంలో ఏమి చేశావు?" అని ప్రశ్నించాడు. సత్యాన్నే చెప్పాలని నిశ్చయించుకొన్న దేవదాసు "ప్రభూ! నేను నిన్న రాజభవనంలో రెండు రత్నాలను దొంగిలించాను" అని జరిగిన విషయమంతా వినిపించాడు. అప్పుడా రాజు మంత్రిని సోదా చేయించి, వాని దొంగతనాన్ని బయటపెట్టాడు. మంత్రిని కారాగారంలో పెట్టించి, దేవదాసుకు మంత్రి పదవిని ఒసంగాడు.

ఆరోజునుంచి దేవదాసుకు ఆర్థిక బాధ లేదు కనుక దొంగతనం మాని వేశాడు. రాజ్య వ్యవహారాలతో తీరిక లేనందువల్ల జూదం కూడా మాని వేశాడు.

చూచారా! బాలలూ! ఒక్క దుర్గుణం మానేస్తే, అన్ని దుర్గుణాలు వాటంతటఅవే తొలగిపోతాయన్న సత్యాన్ని దేవదాసు గ్రహించి సంతోషంగా జీవితం గడిపాడు. ★

# రాధ

[ 9 వ పేజీ తరువాయి ]

అమ్మాయి వచ్చింది రోయ్... త్వరగా నడవరా పాపం పావుగంట పైగా అయింది వచ్చి... ఎవర్రా ఆ అమ్మాయ్...ఎప్పుడూ నాతో చెప్పావు కాదు భలేవాడివిరా మురళీ నీవు ఎంత దాయాలను కొన్నా దాగుతుందిటరా...' రాజు గుక్క తిప్పుకోకుండా అనేశాడు. రాధే వచ్చి ఉంటుందని పించింది...ఇంకెవరొస్తారు?

'నన్నుండిమంటావా ఎటయినా పొమ్మంటావా? ...అయినా పానకంలో పుడకలా నేనెందుకులే...' రాజు అన్నాడు.

'అదేం లేదురా నీ దగ్గర నాకు దాపరికాలేమి ఉంటాయిరా రాజా. ఎవరో ఏమిటో ఎందుకొచ్చారో చూడనీయ్‌రా...' నేనన్నాను.

గదిలో కెళ్లేసరికి రాధ అన్నీ సర్దుతున్నది. ఊడ్చి చెత్త బయటకు తీసుకువచ్చేంతలో నేను కనిపించాను.

'మురళీ నా మీద కోపం వచ్చిందా...రోజూ వస్తానన్నావు...మళ్ళీ వత్తాలేవు. సరేగాని నీవు ఇప్పుడు ఎందు కొచ్చావు రాధా. ఏమనుకొంటారు'

నా మాటకు నవ్వింది. "చేతిమీద కాస్త నీళ్ళు పొయ్యి. గదంతా ఎంత చెత్తగా ఉంది."

కూజా వంచి నీళ్ళు పోశాను. "నీళ్ళు నింపుకొని వస్తాను" ప్రక్కనే ఉన్న పంపులో నీళ్ళు నింపి పెట్టి కుర్చీలో కూలబడిపోయాను.

"నీకు ఈ ఇల్లు తేలిగ్గా తెలిసిందా ... చాలా శ్రమ కలిగించాను రాధా..." నా తెగని ఆలోచనలను తిట్టుకొన్నాను. అయినా ఇంత శ్రమపడి ఇల్లు వెతుక్కుంటూ వచ్చిన రాధ తియ్యని ఊహలను రేపింది. "నీవు ఇలా రావడం ఏమి బాగా లేదు రాధా...నాకు చాలా బాధగా ఉంది."

రాధ గలగలా నవ్వింది. "నేనేమయినా నీకు పెద్ద అధికారినా...బాగుంది. నన్నంత పెద్దగా ఊహించుకొంటున్నావన్నమాట ... అలాంటిదేమి లేదు మురళీ నీవు అనుకొన్నా నీ పొరపాటేమీ లేదు. నేననుకొంటూనే ఉన్నాను ఇలాంటి అనుమానాలే నీకు కలుగుతాయని."

నేనేదో తప్పుచేసినట్లు తల వంచుకున్నాను.

"ఏం మురళీ. ఎందుకు రాలేదు?" నా మొహంలోకి సూటిగా చూచింది.

"ఏంలేదు రాధా...ఆఫీసులో ఎక్కువ పనిఉండి రాలేకపోయాను"

"పైగా ఇవాళటా? బావుంది"

రాజు ఫ్లాస్కుతో వచ్చాడు. 'కాఫీ తెచ్చాను మురళీ ..'

'మంచి మర్యాదస్తుడివిరా... నాకామాత్రం తోచలేదు... కానీయ్ .. నేను . రాజు... మేమిద్దరం ఉంటున్నాం ఈ ఇంట్లో ... నాకు తమ్ముడిలాంటివాడు...'రాధకు పరిచయం చేశాను.

రాధ సంతోషం తెలిపింది. 'ఇప్పుడు కాఫీ ఏమిటి? అనవసరంగా శ్రమపడ్డారు?'

'ఇందులో శ్రమ ఏముంది... ఈ బ్రహ్మచారుల ఇంటికి అతిథులు అసలు రానేరారు. ఎవరయినా వస్తే పండగలా ఉంటుంది మాకు... ఈ మాత్రం మర్యాదయినా చేయకపోతే ఏం బావుంటుంది చెప్పండి...'

కాఫీని మూడుచేశాను. మూడోకుర్చీ లేనందున ట్రంకుపెట్టె లాక్కుని కూర్చున్నాడు రాజు.

'ఈ గదివెనక ఓచిన్న గదీను... దాంట్లో వంట చేసుకొంటాము...' రాజు నిశ్శబ్దాన్ని సహించలేకగాబోలు వివరించాడు.

'రాజూ వంటచేశావా?...'

'చేశాను... దొండకాయ వేపుడు... మీగడ పెరుగుంది...'

'ఇలాగే సర్దుకొంటూంటాము... ఎవరకు వీలుగాఉంటె వాళ్ళం చేసుకొంటూంటాము...'

'బాగుంది .. నన్నుకూడా మీ పార్టనర్‌గా చేర్చుకోకూడదూ...' నవ్వింది రాధ.

'మా రాజు ఇంజనీరు... వంటలో కూడా నూతన పద్ధతులు ప్రవేశ పెడ్తుంటాడు...'

నా మాటలకు అడ్డొచ్చి రాజు అన్నాడు.. .'వినరా ఏమంటున్నారో...నా గురించి నీవూ నీగురించి నేనూ రోజూ ఉండనే ఉందిగా...స్వాగతం... చేతులు కాల్చుకొనే శ్రమ కొంత తగ్గుతుంది. మంచి మంచి భోజనం చేయవచ్చు సుష్టుగా."

ముగ్గురు నవ్వుకొన్నాము. "ఏదో మాటవరసకు చలోక్తిగా అన్నారుగాని మీరెందుకు వస్తారు. సరేగానీ ఈమె పరిచయం ఇవ్వనేలేదు." రాజు నా చేతిని గిచ్చేడు.

"మరచేనురా...రాధరా...రాధ..." అన్నాను ఉత్సాహంగా.

"ఆ... ఏమిటీ ఏ రాధరా బాబూ నీవు నాతో చెప్పుకొని ఏడ్చిన రాధా లేక మరో రాధా?... రాజు నోరు తెరిచాడు. "చచ్చిపోయి చాలా సంవత్సరాలయింది కదరా బాబూ'

"ఆ రాధే ఈమె..." రాజు అమాయకత్వానికి చిన్నగా నవ్వుకొన్నాను.

"చచ్చి పోయిందన్నావు గదరా? మళ్ళీ బ్రతికి వచ్చిందేమిటి? కొంపతీసి దెయ్యం కాదు గదా" రాజు నిజంగా భయపడ్డాడు. వణికాడు...అనూంతంలేని నా చేతులు పట్టుకున్నాడు. దెయ్యంరా"

'కాదురా...' అంటూనే ఉన్నాను. నన్ను బయటకు లాక్కెళ్ళబోయేడు. నాకు మహా చికాకూ, నవ్వూ కూడా కలిగాయి. చేతులు విడిలించుకొన్నాను...కాదురా బాబూ అంటె వినవేం... ఏమైనా మతి పోయిందా?

'నాకు కాదురా, నీకు పోయింది మతి.. నామాట వినరా...' భయంగా జాలిగా చూశాడు రాజు.

రాధ పకపకా నవ్వుతున్నది...నవ్వుతూకూర్చో లేక పోయింది...జుట్టుముడి విడిపడి పరచుకొంది ...చెమటకు నుదటి బొట్టు వ్యాపృతమయింది...

వాడి కళ్ళకు నిజంగా భూతంలానే కనబడుతున్నదేమో! సమయానికి కరెంటు కూడా కొన్ని క్షణాలు ఆగిపోయి వచ్చింది.

నేను చేయి వత్తాను. రాధ ఆపింది '...ఏమిటా పిచ్చి పని...ఇందులో అతని తప్పేముంది... రాజూ...నేను అసలు చావనేలేదు...చచ్చిపోయాననే అనుకొన్నారు అంతే..' రాజును కుర్చీలో కూర్చోబెట్టింది. ఒక గ్లాసు మంచినీళ్ళిచ్చింది. 'పాపం జడుసుకున్నాడు...మీరు మరీ భయపెడుతున్నారు...' రాధ నావంక చిలిపిగా చూసింది.

'ఆ పాపాయి కదూ...జడుసు కొంటాడు? వాడికేటంత ఉన్నాడు వాడికేం భయం?' నేనన్నాను.

"కోతలు ... మొన్న నన్ను చూడగానే ఏమయిందేం అబ్బాయిగారి పని, నడిరోడ్డుమీద బిగుసుకుపోయిందెవరో?..." రాధ విరగబడి నవ్వుతోంది.

రాజు కాస్త తేరుకున్నాడు, "క్షమించండి వదినగారూ, చాలా పొరపాటయింది. అనరాని మాటలన్నాను" లేచి నుంచుని చేతులు జోడించి దీనంగా రాధవంకే చూస్తూండిపోయాడు.

"ఇందులో క్షమించడానికేముంది? చచ్చిపోయిందనుకున్న మనిషి కనిపిస్తే ఎవరికయినా అలాగే అనిపిస్తుంది. కొందరు గుండె పగిలి చస్తారు కూడాను. ఆమె నవ్వును ఆపుకోలేకపోతున్నది. ఆమెతో నాకూ నవ్వు ఆగిందికాదు. మాతో శ్రుతి కలిపాడు రాజు. ఆ ప్రహసనంనుండి తేరుకోవడానికి కొన్ని నిమిషాలు పట్టింది. నవ్వలేక 'అబ్బ, అబ్బ' అనుకొనిగాని తేలికపడలేకపోయాము ముగ్గురమూ.

"వచ్చినందుకు మంచి కాలక్షేపమూ, అపూర్వ అనుభవమూ అయింది, అన్నిటికన్నా మంచి మనసుగల మరదిగారు దొరికారు. మరి నేవెళ్తాను." రాధ మాటలకు "వదినా, వదినా" రాజు ఆనందంతో పొంగిపోయాడు.

"వెళ్ళడానికి వీలులేదు వదినగారూ ... అలా కళ్ళప్పగించి చూస్తావే మురళీ...అందరం కలిసి భోజనం చేద్దాం." రాజు విస్ఫారంగా చూశాడు నన్ను.

"అదే నేనూ అనబోతున్నాను. కానీ మన కాకపాకాలు రాధకు రుచించవు. ఆమె అంతస్తు ఎక్కడ మన అంతస్తు ఎక్కడ?"

[సశేషం]

---

వెంటనే అక్కయ్య దగ్గరకు వెళ్ళి జరిగిన దానికి, నేను క్షమాపణ చెప్పుకుంటాను

మామయ్యా!!! ...

రాధా ...!! అంటూ ప్రభాకరము రాధను దగ్గరకు తీసుకున్నాడు తన బాహువులలోనికి. చూడు రాధా...! ఈ మన కలయిక వలన అటు నాన్నగారి మనస్సు, ఇటు అక్కయ్య మనస్సులకు సంతోషము లభిస్తుంది. వాళ్ళ భగ్నహృదయాలు శాంతిస్తాయి అనాడు తనకబంధ హస్తాలతో మన కుటుంబమును వేరు చేసిన "విధి" ఈ నాడు తనమృదు మధుర హస్తాలతో మనలనందరను ఏకము చేస్తుంది. విధి చాలా గొప్పది అంటూ ఇద్దరూ ఒకరి బాహూ బంధాలలో మరి యొకరు ఇమిడి పోయారు.

★